సంపుటి :02 సంచిక :113 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 21, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 36



## యోగా భారతీయ వారసత్వ సంపద

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- వేయి స్తంభాల దేవాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం
- పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని, అదనపు కలెక్టర్

04


# ఇందిరమ్మ ఇంటి ఇక్కట్లు



## ఉమ్మడి వరంగల్ జిల్లాలో నీరుగారుతున్న పథకం

- రెండు విడతల్లో 47,684 ఇండ్లు మంజూరు
- నిరుపేదలకు సవాల్ గా మారిన నిర్మాణ పనులు
- పెట్టుబడికి నానా ఇబ్బందులు పడుతున్న పేదలు
- 600 చదరపు అడుగుల పరిమితే పెద్ద సమస్య
- పెరిగిన నిర్మాణ వ్యయమూ మరోకారణం
- ఇప్పటివరకు సగం ఇల్లైనా ప్రారంభం కాలేదు..

02




'కూడు.. గూడు.. గుడ్డ.. ప్రతి ఒక్కరి అవసరం.. ప్రతి పేదవాడు తనకు సొంతిల్లు ఉండాలనుకుంటాడు. ఎండొచ్చినా, వానొచ్చినా తన కుటుంబానికి రక్షణ కల్పించాలనుకుంటాడు. బయట అద్దెలు కట్టలేక, కొత్త ఇల్లు కట్టుకునే స్తోమత లేక సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నాడు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, నిరుపేదలకు న్యాయం చేయలేకపోతున్నది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా గూడు సమస్య తీరుస్తుందనకుంటే ఇందిరమ్మ ఇంటి పథకానికి కొరకరాని కొర్రీలు పెడుతున్నది. ప్రభుత్వ ఆశయం బాగానే ఉన్నప్పటికీ, ఆచరణలోకి వచ్చేసరికి పథకానికి సంబంధించిన నిబంధనలు లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నాయి. నిర్మాణానికి పెట్టుబడి లేక నిరుపేదలు ఇంటి పనులు ప్రారంభించేందుకు సాహసం చేయడం లేదు. పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు, పెట్టుబడికి ఇబ్బందులు లబ్ధిదారులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఇల్లు 600 చదరపు అడుగులలోపే ఉండాలనే నిబంధన లబ్ధిదారులకు ఏమాత్రం నచ్చడం లేదు. అంతచిన్న ఇంటిలో పిల్లల పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఎలా చేయగలమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇలా అనేకానేక కారణాల వల్ల ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు జోరందుకోవటం లేదు. తొలి విడతలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఇప్పటి వరకు 50శాతం ఇళ్లు కూడా మొదలుకాలేదు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

**ఉమ్మడి జిల్లాకు విడుదలైన ఇండ్లు**

| జిల్లా | మొదటి విడత | రెండోవిడత |
|---|---|---|
| ములుగు | 771 | 4,229 |
| హనుమకొండ | 705 | 9,916 |
| మహబూబాబాద్ | 602 | 8,966 |
| జనగామ | 726 | 5,308 |
| వరంగల్ | 612 | 11,013 |
| భూపాలపల్లి | 803 | 4,033 |
| మొత్తం | 4,219 | 43,465 |



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఆయనపై బెదిరింపుల కేసు
- పీఎస్ బయట బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

02

# అ'ధనం' ఆఫీసర్స్!



కమిషనర్ గా ఎఫ్ఏసీ బాధ్యతలు చేపట్టిన సుష్మ



దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన కమిషనర్ వెంకటేష్

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు పౌర సేవలు కొరవడుతున్నాయి. అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండటం లేదు. అదనపు బాధ్యతల వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. ఒక్కో అధికారి త్రీ ఇన్ వన్, టూ ఇన్ వన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా ఇక్కడ అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పారిశుద్ధ్యం పడకేస్తుంది. తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. పౌర సేవల కోసం ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ గిరికీలు కొడుతున్నారు. అధికారి లేరనే సమాధానం ఎదరవుతుండటంతో విసిగిపోతున్నారు.

- అక్షరదర్బార్, పరకాల

- టీపీఓ, టీపీఏ త్రీ ఇన్ వన్ బాధ్యతలు
- టూ ఇన్ వన్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏఈ
- వారంలో రెండు మూడు రోజులే ఇక్కడ విధులు
- అందుబాటులో ఉండని అధికారుల వల్ల సమస్యలు ఉత్పన్నం
- పర్యవేక్షణ లోపంతో ప్రజలకు కొరవడుతున్న పౌర సేవలు
- అడిగేవారు లేరని సిబ్బందిలో కొందరి ఇష్టారాజ్యం
- కమిషనర్ గా తాజాగా ఎఫ్ఏసీ బాధ్యతలు స్వీకరించిన టీపీఓ సుష్మ
- ఇంఛార్జి విధానానికే ఇక్కడ సపోర్ట్ లభిస్తున్న వైనం
- పరకాల మున్సిపాలిటీ కార్యాలయం పరిస్థితి ఇది

03

# సిరిసిల్ల అడ్డాగా ఫోన్‌ట్యాపింగ్



- నాటి సీఎం కేసీఆర్, నాటి మంత్రి కేటీఆరే సూత్రధారులు
- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎందరో జీవితాలను నాశనం చేశారు.
- కరీంనగర్ ప్రెస్‌మీట్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్

05

# ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలి

**తహసీల్దార్ కు కాట్రపల్లి గ్రామస్తుల వినతి**

అక్షర దర్బార్, శాయంపేట : ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కాట్రపల్లి గ్రామస్తులు తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు గత ప్రభుత్వం కాట్రపల్లి రెవెన్యూ పరిధి లోని సర్వే నంబర్ 302,303లలో 3.02 ఎకరాల భూమిని 92 మందికి కేటాయించి ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని హద్దులు పెట్టక



పోవడంతో కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ భూమిని అక్రమ దారుల నుండి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అనీఫా గౌస్, మాజీ సర్పంచ్ భాస్కర్, పేరిమాండ్ల చేరాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఈవీ

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లాలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ని శనివారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక వేత్త, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.








# 'ఇందిరమ్మ' ఇక్కట్లు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో నీరుగారుతున్న పథకం
- రెండు విడతల్లో 47,684 ఇండ్లు మంజూరు
- నిరుపేదలకు సవాల్గా మారిన నిర్మాణ పనులు
- పెట్టుబడికి నానా ఇబ్బందులు పడుతున్న పేదలు
- 600 చదరపు అడుగుల పరిమితే పెద్ద సమస్య
- పెరిగిన నిర్మాణ వ్యయమూ మరోకారణం
- ఇప్పటివరకు సగం ఇల్లైనా ప్రారంభం కాలేదు..

**ఉమ్మడి జిల్లాకు విడుదలైన ఇండ్లు**

| జిల్లా | మొదటి విడత | రెండోవిడత |
|---|---|---|
| ములుగు | 771 | 4,229 |
| హనుమకొండ | 705 | 9,916 |
| మహబూబాబాద్ | 602 | 8,966 |
| జనగామ | 726 | 5,308 |
| వరంగల్ | 612 | 11,013 |
| భూపాలపల్లి | 803 | 4,033 |
| మొత్తం | 4,219 | 43,465 |

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిం ది. రూ.5 లక్షల సాయంతో లబ్ధిదారులకు సొంతింటిని నిర్మించుకునేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నది. నాలుగు విడతల్లో హౌసింగ్ ఈఈ, డీఈ, ఏఈ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించి, యాప్లో ఇంటి పురోగతిని అప్లోడ్ చేసిన తరువాతే విడతల వారిగా లబ్ధిదారుల ఖాతాలో డ బ్బులు జమ కానున్నాయి. అలాగే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు మంథని, భద్రాలచం, హుస్నాబాద్, ఇల్లెందు నియోజకవర్గాలు ఉండగా, జనగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాలు పేదలకు సవాల్గా మారిన 'ఇందిరమ్మ ఇల్లు' పథకం సిద్ధిపేట జిల్లా పరిధిలోకి వెళ్లాయి. ఉమ్మడి జిల్లాకు మొత్తం 47,684 ఇళ్లు మంజూరయ్యా యి. తొలి విడతలో ప్రతి మండలం నుంచి ఒక పైలట్ గ్రామాన్ని ఎంపిక చేసి, అలా మొత్తం 4,219 ఇళ్లు మంజూరయ్యాయి. అలాగే రెండో విడతలో 43,465 మంజూరయ్యాయి. తొలి విడతలో లబ్ధిదారుల ఎంపికతో పాటు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ దాదాపు పూర్తయింది. ఇక రెండో విడతలో లబ్ధిదారుల ఎంపిక చేయటంతో వారికి ప్రొసిడింగ్స్ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### - ప్రతిబంధకంగా నిబంధనల కొర్రీలు

ప్రభుత్వం నిబంధనల మేరకే ఇంటిని నిర్మించుకోవాల్సి ఉండటం కూడా ప్రతిబంధకంగా మారుతున్నది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇంటికి ప్రభుత్వం అందించే సాయంతో పాటు లబ్ధిదారుడు కూడా కొంత మొత్తాన్ని కలుపుకుని, తన అవసరాలకు తగ్గట్టుగా ఇంటిని నిర్మించుకున్నారు. ప్రస్తుతం 600 చదరపు అడుగుల పరిధి లోనే ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటేనే రూ.5 లక్షల సాయం అందుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో చాలామంది లబ్ధిదారులు ఆలోచనలో పడుతున్నారు. కొద్దిగా ఆర్థికంగా ఉన్న లబ్ధిదారులైతే మళ్లీ ఇంటిని నిర్మించుకునే అవకాశాలు ఉండవని, కట్టుకునేదేదో కొంచెం విశాలంగా నిర్మించుకుంటే బాగుంటుందనే ఆలోచనలో ఉన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేసినా, ఏదైనా శుభకార్యం చేసినా వచ్చే బంధు, మిత్రులకు చిన్న ఇంటితో ఇబ్బందిగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే సాయంతో పాటు కొంత మొత్తాన్ని కలుపుకుని పెద్దగా ఇంటిని నిర్మించుకోవాలని భావిస్తున్నప్పటికి నిబంధనలు ప్రతిబంధకంగా మారుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

### పెట్టుబడి ఇబ్బందులు..

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పేదలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలంటే చేతిలో కనీసం లక్షన్నర రుపాయలైనా ఉండాలి. ఆ మొత్తం చేతిలో ఉంటే ఎప్పుడో చిన్నదో పెద్దదో ఇల్లు కట్టుకునే వాళ్లం కదా అని లబ్ధిదా రులు వాపోతున్నారు. ఇందిరమ్మ ఇంటిని బెస్మెంట్ వరకు నిర్మించాలంటే.. పిల్లర్ల కోసం పునాది తవ్విన వారితో పాటు మేస్త్రీ, కూలీల ఖర్చుతో పాటు ఇనుము, సిమెంట్, ఇసుక తదితర వాటికి కనీసం రూ.1.50లక్షల వరకు ఖర్చు వస్తుందని అంచనా వేస్తున్నారు. అప్పోసప్పో చేసి ఇంత పెట్టుబడి పెట్టి నప్పటికీ బిల్లులు వస్తాయో రావో అనే టెన్షన్ లబ్ధి దారుల్లో నెలకొంది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కొడిశెలమిట్ట గ్రామంలో 69ఇళ్లు మంజూరు కాగా, 52 ఇళ్ల పనులను ప్రారంభించారు. వీటిలో 43 ఇళ్లు బేస్మెంట్ వరకు పూర్తయినప్పటికి పైసా బిల్లులు చెల్లిటం లేదని, యాప్లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అధికారులు దాటవేస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి సంఘటనలతో పాటు అధికారులు ఎప్పటి కప్పుడు ఇంటిని పర్యవేక్షించి, నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే బిల్లులు చేస్తామని చెప్తున్నారు.

### ముగ్గుపోసేందుకు వెనుకడుగు..

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మంజూరు పత్రం తీసుకున్న 45 రోజుల్లోపు ఇంటికి కావాల్సిన సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలనే నిబంధన లబ్ధి దారులను కలవర పెడుతోంది. ఇంటికి కావాల్సిన ఇసుక, సిమెంట్, స్టీల్, తలుపులు, కిటికీలు, ఇటుక తదితర సామగ్రి సమకూర్చుకోవాల్సి ఉంది. పెరిగిన నిర్మాణ వ్యయం లబ్ధిదారులపై భారంగా మారుతుంది. ముందస్తుగా ప్రభుత్వం ఎలాంటి పెట్టుబడి సాయం అందించటం లేదు. దీంతో పెరిగిన సిమెంట్ బస్తా రూ.350 _ రూ.450 వరకు ధరలున్నాయి. ఒక ఇటుక రూ.8 నుంచి రూ.12 వరకు నాణ్యతను బట్టి ధరలు ఉన్నాయి. స్టీల్తో పాటు ఇతర సామగ్రిని ఒకేసారి సమకూర్చుకోవటం పేదలకు ఆర్థికంగా భారమవుతుందనే చర్చ జరుగుతోంది. 90 రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాల్సి ఉండటంతో పెట్టుబడి వ్యయం పెరిగి ఇందిరమ్మ ఇళ్లు ముందుకు సాగుతాయా .. ? అనే ప్రశ్న తలెత్తుతున్నది. వీటితో పాటు వర్షాకాలం ప్రారంభం కావటంతో ఇంటి నిర్మాణాలను ప్రారంభించేందుకు కూడా లబ్ధిదారులు ఆసక్తి చూపటం లేదు. జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలం తానేదారి పల్లిలో 109 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 66 గృహాలకు ముగ్గు పోసి పనులు చేపట్టగా, మిగతా 43 మంది ముగ్గు పోసేందుకు ఆసక్తి చూపటం లేదు. నోటిసులు ఇచ్చినప్పటికీ రేపు మాపు అంటు దాటవేస్తుండ టంతో అధికారులకు ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితులే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో నెలకొంటున్నాయి. ఇందిరమ్మ పథకం సజావుగా ముందుకు సాగా లంటే ప్రభుత్వం కొన్ని నిబంధనలను ఎత్తివేయాలని కోరుతున్నారు. ప్రధానంగా ఇంటి నిర్మాణం ప్రారంభిం చినప్పుడే ప్రభుత్వం లబ్ధిదారుల కు పెట్టుబడి సాయం కొంత అందించాలని, అలాగే ఇంటి నిర్మాణానికి ఎలాంటి నిబంధనలు లేకుండా లబ్ధిదారులు కొంత మొత్తాన్ని కలుపుకుని తమ అవసరాలకు అనుగుణంగా ఇంటిని నిర్మించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని జనం విజ్ఞప్తి చేస్తున్నారు.

# విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

**జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వీరు నాయక్**

అక్షర దర్బార్, రేగొండ: రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వీరు నాయక్ అన్నారు.ఈ మేరకు ఆయన శనివారం మండల వ్యవసాయ అధికారి వాసు దేవ రెడ్డి తో కలిసి మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తనాలకు సంబంధించిన పిసి లు,ఇన్వాయిస్ లు, స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్కు లను పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని విక్రయదారులకు సూచించారు. అలాగే అట్టి బిల్లులను పంట కాలమైపోయే వరకు భద్రపరచుకోవాలని రైతులను కోరారు. బిజీ 2 పత్తి విత్తనాల ధర 901 రూపాయలు గరిష్ట చిల్లర ధర కన్నా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే అట్టి డీలర్ పైన విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుని అట్టి షాపును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు 60 నుండి 75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతనే పత్తి విత్తనాలు నాటుకోవాలని సూచించారు. మన రాష్ట్రంలో బిజీ పత్తి విత్తనాలకు ఎలాంటి అనుమతి లేదని అట్టి విత్తనాలను సాగు చేసి రైతులు నష్టపోవద్దని కోరారు.



# 'కొండా'పై ఫిర్యాదు



అక్షర దర్బార్, పరకాల : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, గీసుకొండ మండల అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, సంగం మండల అధ్యక్షులు సొల్లుటి మాధవరెడ్డి, దామర మండల అధ్యక్షులు మన్యం ప్రకాష్ రెడ్డి, నడిగూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు

**ఏబీవీపీ చిట్యాల కార్యదర్శి బుర్ర అభిజ్ఞ గౌడ్**




అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలో ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలు నిర్వహిస్తున్నారని ఏబీవీపీ చిట్యాల కార్యదర్శి బుర్ర అభిజ్ఞ గౌడ్ ఆరోపించారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఎంఈవో స్పందించి అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుర్ర అవినాష్, బుర్ర నాగరాజు, సరిగొమ్ముల శశి తదితరులు పాల్గొన్నారు.






# అధనం ఆఫీసర్స్!

- టీపీఓ, టీపీఏ త్రీ ఇన్ వన్ బాధ్యతలు
- టూ ఇన్ వన్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏఈ
- వారంలో రెండు మూడు రోజులే ఇక్కడ విధులు
- అందుబాటులో ఉండని అధికారుల వల్ల సమస్యలు ఉత్పన్నం
- పర్యవేక్షణ లోపంతో ప్రజలకు కొరవడుతున్న పౌర సేవలు
- అడిగేవారు లేరని సిబ్బందిలో కొందరి ఇష్టారాజ్యం
- కమిషనర్ గా తాజాగా ఎఫ్ఏసీ బాధ్యతలు స్వీకరించిన టీపీఓ సుష్మ
- ఇంఛార్జి విధానానికే ఇక్కడ సపోర్ట్ లభిస్తున్న వైనం
- పరకాల మున్సిపాలిటీ కార్యాలయం పరిస్థితి ఇది

అక్షరదర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు పౌర సేవలు కొరవడుతున్నాయి. అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండటం లేదు. అదనపు బాధ్యతల వల్ల ఈ పరిస్థితి త లత్తింది. ఒక్కో అధికారి త్రీ ఇన్ వన్, టూ ఇన్ వన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా ఇక్కడ అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పారిశుద్ధ్యం పడకేస్తుంది. తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. పౌర సేవల కోసం ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ గిరికీలు కొడుతున్నారు. అధికారి లేరనే సమాధానం ఎదరవుతుండటంతో విసిగిపోతున్నారు.

**- అదనపు బాధ్యతలు**

పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు కొందరు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ) మూడు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. పరకాల టీపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుష్మ జనగామ జిల్లా స్టేషన్ ఘణపురం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా పరకాల మున్సిపాలిటీ రెగ్యులర్ కమిషనర్ సీహెచ్ వెంకటేష్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో టీపీఓ సుష్మ ఇక్కడి మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం (ఎఫ్ ఏసీ) బాధ్యతలు చేపట్టారు. ఇక టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ (టీపీఏ) ఖురేషి కూడా త్రీ ఇన్ వన్ గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ టీపీఏగా బాధ్యతలు నిర్వహిస్తూనే వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ, ములుగు జిల్లాలోని ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో టీపీఏగానూ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఈయన మూడు చోట్ల రెండేసి రోజులు చొప్పున విధులకు హాజరవుతున్నట్లు తెలిసింది. అలాగే ఇక్కడి అసిస్టెంట్ ఇంజనీరు (ఏఈ) రంజిత్ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ ఏఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఏఈ రంజిత్ రెండు చోట్ల మూడేసి రోజుల చొప్పున విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**- అందుబాటులో ఉండని వైనం**

పరకాల మున్సిపాలిటీ కమిషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన టీపీఓ సుష్మ అదనపు బాధ్యతల కోసం స్టేషన్ ఘణపురం మున్సిపాలిటీకి వెళ్లి రావాల్సిన పరిస్థితి. ఆమెతోపాటు టీపీఏ వారంలో రెండు రోజులు మాత్రమే పరకాల మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పరిస్థితి కొనసాగుతుంది. ఏఈ రంజిత్ వారంలో ఇక్కడ మూడు రోజులు మాత్రమే పనిచేస్తున్న పరిస్థితి. ఇలా అధికారులు అందుబాటులో ఉండకపోతుండటం వల్ల ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమయానికి ఇంటి పర్మిషన్లు అందక, నల్లా కనెక్షన్ లభించక, పరిశుభ్రత లోపిస్తే, నీటి సరఫరాలో అంతరాయం కలిగితే అందుబాటులో ఉండని అధికారుల వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పర్యవేక్షణ లోపించడం వల్ల మున్సిపాలిటీ సిబ్బంది కూడా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారనే ఆరోపణ ఉంది. అంతేకాదు మున్సిపాలిటీ సిబ్బందిలో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు లేకపోలేదు. పాలకవర్గం లేకపోవడం వల్ల తమను అడిగే వారే లేరనే ధీమా అధికారులు, సిబ్బందిలో కనబడుతుంది.




కమిషనర్ గా ఎఫ్ఏసీ బాధ్యతలు చేపట్టిన సుష్మ



దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన కమిషనర్ వెంకటేష్

**- ఇంఛార్జికే సుముఖత**

పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్చార్జి అధికారులు ఉండాలనే కొందరు కోరుకుంటున్నట్లు తెలుస్తుంది. గతంలో ఈ మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసిన నరసింహ వివిధ కారణాలవల్ల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో టీపీఓ ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. తిరిగి మరోసారి అదే పరిస్థితి పునరావృతమైంది. కొద్ది నెలల క్రితం ఇక్కడ రెగ్యులర్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ వెంకటేష్ తాజాగా పరకాలలో తాను పనిచేయలేనని జిల్లా కలెక్టర్ ను కలిసి గోడు వెళ్ళబోసుకుని దీర్ఘకాలిక సెలవుపై శుక్రవారం వెళ్ళిపోయినట్లు తెలిసింది. స్థానికుడైన వెంకటేష్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో మళ్లీ టీపీఓ పరకాల మున్సిపాలిటీ కమిషనర్ గా ఎఫ్ఏసీ బాధ్యతలు స్వీకరించారు. అధికార పార్టీ ఒత్తిళ్లు, మున్సిపాలిటీ కార్యాలయంలోని సిబ్బంది సహకరించకపోవడం, సమస్యలు సృష్టించటం, ఇతర కారణాలవల్ల రెగ్యులర్ కమిషనర్లు దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళిపోతున్నారని, ఉద్దేశపూర్వకంగానే ఇది జరుగుతుందనే టాక్ ఇక్కడ వినపడుతుంది.

# సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



అక్షర దర్బార్, శాయంపేట : పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.మండలంలోని మైలారం,హుస్సేన్ పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు నిర్మిస్తామని పేదోడిని మోసం చేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ పేదవారికోసం ఇళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. అలాగే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సంబధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఇసుక టోకెన్లు తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసికె కుమార్, లడే రాజ్ కుమార్, గుండేకారి రాజేందర్, రాజు పాల్గొన్నారు.

# నర్సంపేటలో వికసిత్ భారత్ సంకల్ప సభ

అక్షర దర్బార్, నర్సంపేట : బీజేపీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నర్సంపేట పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడారు. 2014 నుండి 2024 వరకు బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కునమల్లా పృథ్వీ గారు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామ్ చందర్ ,జిల్లా నాయకులు మల్యాల వినయ్,కుంభం కోమల్ రెడ్డి,శీలం సత్యనారాయణ పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : తెలంగాణలోని గ్రామాల్లో అమలవుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని బీజేపీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన 11 ఏండ్ల కాలంలో గ్రామస్థాయిలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో పెన్నంపల్లి పాపయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు

# ఇందిరమ్మ అమృతం ప్రోగ్రాం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం జడలపేట, నైన్ పాక గ్రామాల అంగన్వాడీ సెంటర్ల పరిధిలో శనివారం ఇందిరమ్మ అమృతం ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో కూడిన పల్లి పట్టీలను కిషోర బాలికలకు అందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలికలందరికీ నెలకు రెండు ప్యాకెట్లు చొప్పున మొత్తం 30 పీసులు పంచడం జరిగిందని ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వాసంతి, ఊర్మిళా రెడ్డి, జరీనా బేగం, అంగన్వాడీ టీచర్స్ , ఆశ వర్కర్స్ హాజరయ్యారు.

# కౌశిక్ రెడ్డి అరెస్టు అన్యాయం

**- కేటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భరత్ రెడ్డి**



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించినందుకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్టు చేయడం అక్రమమని, అన్యాయమని కేటీఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి అన్నారు. బేషరతుగా కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.











# యోగా భారతీయ వారసత్వ సంపద

- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
- **వేయి స్తంభాల దేవాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం**
- **పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, అదనపు కలెక్టర్**
- **ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యోగా డే వేడుకలు**

అక్షరదర్బార్, హనుమకొండ: యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సీసీ కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యోగాను ఐక్యరాజ్యసమితి 177 దేశాల అనుమతితో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగాను అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీ ని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రాల సమాచారం అందించినట్లయితే యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగా వేడుకలకు చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సంవత్సరం "యోగా ఫర్ వన్ ఎర్త్ ... వన్ హెల్త్" థీమ్ చేపట్టినట్లు తెలిపారు. శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి, మంచిని ఆచరిస్తూ, మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాధించేందుకు దివ్యమైన ఆయుధంగా యోగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్సై అశోక్ ఉన్నారు.

### పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీజేపీ ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమాన్ని బీజేపీ నేత పగడాల కాళీ ప్రసాద్ రావు ప్రారంభించారు.

### యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

అక్షర దర్బార్, దుగ్గొండి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని గిర్నిబావి ఎంజేపీ గురుకుల ప్రత్యేక అధికారి ఒదల మల్లయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో యోగా డే నిర్వహించారు. ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చిన్నారుల యోగాసనాలు ఆకట్టుకున్నాయి.

### యోగాతో మానసిక ప్రశాంతత

అక్షర దర్బార్, నర్సంపేట : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నర్సంపేట అధ్యక్షుడు వీఎం జయుడు అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలో ఫిట్నెస్ గ్రూప్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయుడు మాట్లాడుతూ.. మానసిక ఒత్తిడిని తగ్గించి ఆధ్యాత్మిక చింతన, ప్రశాంత వాతావరణంలో జీవనం సాగాలంటే నిత్యం యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగిశెట్టి ప్రసాద్ ,వైద్యులు డాక్టర్ పి గోపాల్ డాక్టర్ రవి కృష్ణ డాక్టర్ రాజేష్, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, బాలాజీ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రామరాజ్ , బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ కూతురు వీరారెడ్డి, శ్రీనివాసరావు శ్రీకాంత్, వీరభద్రరావు వీరభద్రారావు, సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నముప్పారంలో..

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్ లో శనివారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగాకు సంబందించిన వివిధ ఆసనాలు, ఆవశ్యకత గురించి పాఠశాల కరెస్పాండంట్ కాలేరు శ్రీనివాస్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యోగా ఉపాధ్యాయులు నర్రా యాకాంభ్రం, బీసు నాగమణి, ఉపాధ్యాయులు రంజిత్, మహేందర్, సత్యనారాయణ, నరేష్, శ్రీనివాస్, అక్బర్, హరిప్రసాద్, సురేష్, జ్యోతి, సరిత, సుస్మిత, రమ, సమత పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో ఎస్సై-2 ఈశ్వరయ్య, ఎంఈఓ రఘుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువకులు పలు యోగాసనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బుర్ర సదయ్య, వార్డెన్లు వేణు సింగ్, అరుణ, ఉపాధ్యాయులు బొమ్మరాజమౌళి, సరళ దేవి, నీలి మారెడ్డి రామనారాయణ కల్పన,శంకర్, మౌనిక, ఉస్మాన్ అలీ,బుజ్జమ్మ, మైదం శ్రీకాంత్ రాయిని శ్రీనివాస్ కెన్నారపు ప్రభాకర్ పాల్గొన్నారు.



# శ్రీ వేద పాఠశాలలో ఘనంగా యోగా డే

అక్షర దర్బార్, పరకాల : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో పాఠశాల హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంతత లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఉదయం, సాయంత్రం యోగా తప్పనిసరిగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తిరెడ్డి, వేద పాల్గొన్నారు.







# సిరిసిల్ల అడ్డాగా ఫోన్‌ట్యాపింగ్

- నాటి సీఎం కేసీఆర్, నాటి మంత్రి కేటీఆరే సూత్రధారులు
- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎందరో జీవితాలను నాశనం చేశారు.

- కరీంనగర్ ప్రెస్మీట్లో కేంద్ర మంత్రి బండి సంజయ్

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్ జరిగిందని, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు చాలా మంది జీవితాలను నాశనం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ట్యాపింగ్ చేసేవారు బీజేపీ నేతలు, వారి భార్యల ఫోన్లు, జడ్జీలు, జర్నలిస్టుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. ఫోన్ట్యాపింగ్ కేసును మామూలు పోలీస్‌లతో విచారణ చేయించడం కంటే, సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(సీబీఐ)తో దర్యాప్తు చేయించాలని అభిప్రాయపడ్డారు. నాటి సీఎం కేసీఆర్, నాటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే ప్రభాకర్రావు తన బృందంతో ఫోన్ట్యాపింగ్ చేయించారన్నారు. ఈకేసులో ఇప్పటివరకు కేసీఆర్, కేటీఆర్‌కు పోలీసులు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు వారేనని ఆరోపించారు. ప్రభాకర్రావుకు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మర్యాదలు చేయడం ఆపాలని హితవు



పలికారు. గతంలో తనపై వచ్చిన పేపర్ లీక్ కేసులో ప్రభాకర్రావు ఆదేశాలతోనే అరెస్టు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్‌రావు అండ్ కోను కాపాడే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్తున్నారో అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణను సర్వనాశనం చేసింది కేసీఆర్, కేటీఆర్లే అని మండిపడ్డారు. తనకు సిట్ నుంచి విచారణకు కాల్ వచ్చిందని, తాను తప్పకుండా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు
# మంజూరు చేయాలి

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీతల రమేష్ మాదిగ



అక్షరదర్బార్, వెంకటాపురం,నూగూరు: గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీతల రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఆవరణలో మండల అధ్యక్షుడు తోకల శివ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆలోచించి వారి సేవలను గుర్తించి పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెల్పుల మనోజ్ మాదిగ, నాయకులు యాసం వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

- శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బెయిల్ మంజూరు
- సుబేదారి పీఎస్ లో బెదిరింపుల కేసు
- బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సుబేదారి పోలీసులు శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి తీసుకున్నారు. క్వారీ నిర్వహిస్తున్నందుకు తనకు భారీ మొత్తంలో డబ్బు చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తమను బెదిరింపులకు పాల్పడాడని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలానికి చెందిన ఓ క్వారీ యజమాని ఇటీవల హనుమకొండలోని సుబేదారి పోలీసులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. పోలీసులు ఈ కేసులో ఎమ్మెల్యేపై బీఎన్ఎస్ సెక్షన్ 308 (2), (4), 352 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీనిలో భాగంగానే శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్ మంజూరైంది.

**- కుట్రలకు భయపడం : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

సీఎం రేవంత్ రెడ్డి కుట్రలకు తాము భయపడేది లేదని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం తన బినామీల ద్వారా నడిపిస్తున్న అక్రమ క్వారీ పనులను ప్రశ్నించినందుకే తనపై కేసు నమోదు చేశారని ఆరోపించారు. అయినప్పటికీ, తాను వెనుకాడనని, ప్రభుత్వ పెద్దల అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. శంషాబాద్ ఎయిర్పోర్టులను తనను అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. కమలాపూర్ మండలంలో సీఎం రేవంత్, మంత్రి సీతక్క బినామీలు క్వారీ నడిపిస్తున్నారని ఆరోపించారు.

**- ఎంజీఎంలో వైద్యపరీక్షలు..**

ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్న పోలీసులు సరాసరి ఆయన్ను వరంగల్కు తరలించారు. ఎంజీఎం ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఎమ్మెల్యేతో మాట్లాడేందుకు యత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నది.

**- కేసులు మా సంకల్పాన్ని దెబ్బ తీయలేవు : కేటీఆర్**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. అక్రమ కేసులు బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని దెబ్బ తీయలేవని కొట్టిపడేశారు. కౌశిక్ రెడ్డి అరెస్టు దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్, మంత్రుల అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే తమ పార్టీ నేతలపై కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు.

## యథేచ్ఛగా పీడీఎస్
# రైస్ అక్రమ దందా

- ఈ వ్యవహారం వెనుక రైస్ మిల్లర్ల పాత్ర
- కొందరు రేషన్ డీలర్ల సహకారం

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: పీడీఎస్ బియ్యం అక్రమ దందా మళ్లీ యథేచ్ఛగా కొనసాగుతుంది. ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తే బియ్యం దందా ఆగిపోతుందని ప్రభుత్వం భావించింది. కానీ గతంలో లాగానే రేషన్ బియ్యం అక్రమ దందా కొనసాగుతుందని తెలుస్తోంది. ఈ దందా వెనక రైస్ మిల్లర్ల పాత్ర ఉందని ప్రచారం జరుగుతోంది. రేషన్ డీలర్ల వద్ద కిలోకు రూ.20 చొప్పున కొని రైస్ మిల్లుల్లో బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి మార్కెట్ లో రూ.45 చొప్పున క్వింటాళ్ల కొద్ది అమ్ముతున్నట్లు తెలుస్తోంది. రెవిన్యూ అధికారులు అక్రమ బియ్యం దందాపై కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సన్న బియ్యం పంపిణీ చేసినా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా మాత్రం అధికారులు నివారించలేక పోతున్నారన్నది స్పష్టమవుతుంది. రేషన్ దుకాణాల్లో నుంచి తీసుకు వెళ్లి తినే దానికంటే నిల్వ చేసి అధిక ధరలకు అమ్ముకునే వారి సంఖ్యనే ఎక్కువగా ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది.

రేషన్ బియ్యం సేకరణకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలే సంచరిస్తున్నాయని, కొందరు రేషన్ డీలర్లు దీనికి సహకరిస్తున్నారని, వారి అండదండలతోటే చైన్ సిస్టం మాదిరిగా బియ్యం అక్రమ వ్యాపారం మళ్లీ పునః ప్రారంభమైనట్లు ప్రచారం జరుగుతోంది. రేషన్ దుకాణాల డీలర్లతో పాటు వినియోగదారుల నుంచి ప్రత్యేకంగా కొనుగోలు చేస్తూ వాటిని ప్రత్యేక గోదాములు, ఇండ్లలో నిలువ చేస్తున్నారు. ఇక్కడి నుంచి రైస్ మిల్లులకు తరలిస్తూ వాటిని రీసైక్లింగ్ చేసి 25కిలోల బస్తా చొప్పున మార్చి ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అంతేగాకుండా మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అన్ని వ్యాపారాల్లో కంటే బియ్యం వ్యాపారంలోనే ఎక్కువ కమిషన్ వస్తుండదంతో ఈ బిజినెస్ పైనే ఎక్కువమంది దృష్టి సారిస్తున్నారు. కొంతమంది రైస్ మిల్లర్లు కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని సీఎంఆర్ కోసం తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడుతూ.. నిల్వ చేస్తూ అధికారులకు చిక్కిన వారిపై నమోదు చేసే పీడీ యాక్టు, 6ఏ కేసులు ఎక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- సమగ్ర విచారణ ఎక్కడ**

అక్రమంగా నిల్వ ఉంచిన, తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు, అధికారులు పట్టుకుంటున్నారు. కానీ వాటి మూలాల్లోకి వెళ్లి సమగ్ర విచారణ చేయడం లేదని సమాచారం. బియ్యం పట్టుకున్న వెంటనే సదరు వ్యక్తులపై లోతుగా విచారణను చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టుబడిన వ్యక్తులు ఎక్కడి నుంచి వాటిని సేకరించారు. ఎన్ని నెలల నుంచి ఈ వ్యాపారం సాగుతోంది. తదితర అంశాలపై లోతుగా దర్యాప్తు జరగకపోవడం వల్లనే కేసులు నమోదైనా మళ్లీ ఇదే దందా సాగించడమో లేదంటే వారి ప్రతినిధులను ఈ వ్యాపారంలోకి దింపి వెనుక నుంచి నడిపించడం లాంటివి చేస్తున్నారని తెలుస్తోంది. దొరికిన బియ్యానికి లెక్కలు అడిగి చర్యలు తీసుకుంటున్నారు తప్పితే వారి వ్యాపార చరిత్రపై ఆరా తీయడం లేదనే ఆరోపణ ఉంది.



## పీడీఎస్ రైస్ పట్టివేత

అక్షరదర్బార్, గార్ల: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సూర్యతండాలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. రేషన్ కార్డుదారుల నుంచి మధ్యవర్తులు కొందరు కొనుగోలు చేసి నల్ల బజారుకు తరలించేందుకు పీడీఎస్ బియ్యాన్ని సూర్యతండాలోని భూక్యగంగ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. బియ్యాన్ని మహబూబాబాద్ లోని ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలించారు. పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, డీటీ రమేష్, ఏఎస్ఐ రవీందర్, ఎండీ సిరాజు పాషా, సిబ్బంది బియ్యం పట్టివేతలో పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915